స్పీకర్ చొరవతో సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 26వ వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి 26వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ రెండు వార్డుల్లో మంచినీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారం కోసం కౌన్సిలర్ పద్మావతి నాసా స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న నాసా స్వచ్ఛంధ సంస్థ, అమెరికాలోని వెల్స్ ఫర్ లైఫ్ సంస్థతో కాంబినేషన్‌లో కలిసి ఈ రెండు వార్డుల్లో తాగునీటి బోర్ల ఏర్పాటు చేపట్టింది. ఫలితంగా 4వ మరియు 26వ వార్డుల్లో చెరో బోరు విజయవంతంగా ఏర్పాటు చేసి శనివారం ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. బోర్ల ఏర్పాటు చేయడానికి సహకరించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి గారికి, నాసా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీబా సంస్థ డైరెక్టర్ రాజా కులపతి, వెల్స్ ఫర్ లైఫ్ డైరెక్టర్ మైక్ వైజర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, నూకాంబి అమ్మవారి ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్, స్థానిక మహిళలు, యువత, నాసా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గెడ్డ వాగులో రహదారి నిర్మించడం చట్టావిరుద్ధం

ఎపి ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఎల్లుప్పి పంచాయితీలో ఎల్లుప్పి రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 16,14,10 లలో నీరు ప్రవహిస్తున్న ప్రభుత్వ గెడ్డ వాగులో రహదారి నిర్మించడం చట్టవిరుద్ధమని ఎపి ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, పెందుర్తి టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా అయన శనివారం స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలో ఓ వ్యక్తి కి 150 ఎకరాల భూమి ఉండగా, ఆ భూమి లోకి వెళ్లేందుకు దళితుల పశువుల పాక లను అక్రమంగా తొలగించి రహదారి వేసిన రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు. దళితుల పక్షాన తాము పోరాటం చేస్తామన్నారు. రెవిన్యూ అధికారులు డబ్బున్నవాళ్ళకే కొమ్ము కాయడం సరికాదన్నారు . ప్రభుత్వం ఇటీవల ఎవరైనా ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణ లో ఉంటే వాటిని రెగ్యులర్ చేయాలని జీవో నెం లు 60,396వంటివి విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ స్థలాల్లో తరాల నుండి పశువుల పాకలు వేసి జీవనోపాధి చేస్తున్న దళితులకు రెవిన్యూ అధికారులు భూములు రెగ్యులర్ చేయాలని, కాని దానికి భిన్నంగా భూ యజమానికి రెవిన్యూ అధికారులు కొమ్ముకాసి రహదారి నిర్మించడం అన్యాయమన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వానికి భూములు అవసరమైతే రైతులకు పరిహారం చెల్లించిన పిమ్మట భూములను తీసుకుంటుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ గండి దేముడు, టిడిపి నేతలు బొబ్బరి కన్నారావు, కోరాడ శ్రీనివాసరావు, బలిరెడ్డి అప్పారావు, పెద్దాడ రమణమ్మ, పాపాన ఎల్లాజి నాయుడు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

విశాలాంధ్ర-అనకాపల్లి: కుప్పం నుండి ఇచ్చాపురం వరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర దిగ్విజయం గా పూర్తి చేసుకొని వస్తున్న బృందాన్ని అన్ని మాల సంఘాలు మాల ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో అనకాపల్లికి స్వాగతం పలికి,అనకాపల్లి లో నాలుగు రోడ్ల జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అక్కడ నుండి భీముని గుమ్మం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు యువత కేరింతలతో భారీ ర్యాలీ జరిగింది, ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ, చంద్రబాబు మాలల ను పూర్తిగా అణగదొక్కడమే లక్ష్యం గా విద్యా ఉద్యోగాలకు దూరం చెయ్యడమే ధ్యేయం గా సుప్రీం కోర్టు తీర్పును సైతం వ్యతిరేకిస్తూ రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ వర్గీకరణ చేసారని ఇదే మాలలు రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు కి వాళ్ళ పార్టీకి రాజకీయ సమాధి కట్టడం తప్పదని ఘాటుగా హెచ్చరించారు, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లి బిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ. వెంటనే ఎస్సీ వర్గీకరణ ను వెనక్కి తీసుకోవాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతన్ని పెంచాలని దళిత క్రైస్తవులక ఎస్సీ హెూదా ఇవ్వాలని దళితుల మీద జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ పోరాటం ఇప్పుడే మొదలైందని ఇక మీదట మరిన్ని రూపాల్లో మాలల ను చైతన్య పరచడం జరుగుతుందని సంయుక్తంగా ప్రకటించారు ఈ కార్యక్రమం అనకాపల్లి జిల్లా ఆర్పిఐ అధ్యక్షులు మల్లారపు లోవచంద్. డివిఎంసి సభ్యులు రేబాక మధుబాబు దళిత నాయకులు మద్రా చంద్రశేఖర్,ఏ.ఎయిమ్ ప్రకాష్, జై భీం సేన కార్యనిర్వాహ కార్యదర్శి సూర్యనారాయణ,బందిల భాస్కర్ గుడాల ప్రసాద్, బొత్స అప్పారావు,కందిపూడి మోహన్ రావ్, విజయనగరం జిల్లా ఆర్.పి.ఐఐ అధ్యక్షులు దేముడు యువత ఎక్కువ సంఖ్య లో పాల్గొన్నారు.

మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం చదవాలి

భారతీయ వరి పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం. సుందరం

విశాలాంధ్ర-పాయకరావుపేట : విద్యార్థులు మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం చదవాలని భారతీయ వరి పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం.సుందరం అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన యువ ప్రేరణ సదస్సులో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సుతో పనులు జరిగే రోజుల్లో మనం ఉన్నామని, మన ఆలోచనల నందు సృజనాత్మకత లేకపోతే కేవలం యాంత్రికంగా మిగిలిపోతామన్నారు. విద్యార్థులు పరీక్షల కోసం కాకుండా తమ జీవిత లక్ష్య సాధన కొరకు సిద్ధంగా ఉండాలన్నారు. సవాళ్ళను అధిగమించేలా, అవకాశాలను అందిపుచ్చుకొనేలా విద్యార్థులు తమ ప్రయత్నాలను కొనసాగించాలని తెలిపారు. ఓటమి అనేది ప్రయత్నం సరైన పద్ధతిలో లేనప్పుడు మాత్రమే పొందుతామని, ఓటమి చెందినప్పుడు నిరాశ చెందక దానిని ఒక సవాలుగా తీసుకొని సరైన ప్రయత్నం చేస్తే గెలువు సొంతమవుతుందని తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇచ్చే ప్రేరణతో ఉన్నత శిఖరాలను చేరగలమని, మార్కులు మీ మేధస్సుకు కొలమానం కాదని, లక్ష్య సాధన కోసం మొదటి నుండి కృషి చేయాలని, గెలుపు ఒక్క రోజులో పొందే ప్రక్రియ కాదని, కొన్ని సంవత్సరాల కఠోర శ్రమ అవసరం అని, సమాజంలో ఉన్నత స్థానం లో ఉన్న వ్యక్తు ల వెనుక కొన్ని సంవత్సరాల వారు ఎంచుకున్న రంగంలో కృషి, పట్టుదల, నిబద్ధతతో పైకి వచ్చిన వారేనని తెలిపారు. స్పేసెస్ డిగ్రీ కళాశాలతో అవగాహనా ఒప్పందం చేసుకున్నామని, భవిష్యత్ లో కొంతమంది శాస్త్రవేత్తలను తయారు చేయగలమని తెలిపారు. అనంతరం శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు, ప్రెసిడెంట్ డాక్టర్ కంటిపూడి నరేంద్ర బాబు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, అతిథులు కలిసి అకడమిక్ క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. రామకృష్ణారెడ్డి, డీన్ డాక్టర్ వి.వి.ఎస్.బి.బంగార్రాజు, వైస్ ప్రిన్సిపల్ పెనుగొండ సుబ్బారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

04

కన్న తల్లినే హత్య చేసిన ప్రబుద్ధుడు

పుస్తెలతాడు కోసమే గొడవ

వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నర్సీపట్నం: మద్యానికి బానిసగా మారిన కొడుకు తల్లి మెడలోని బంగారు తాడు కోసం నవమాసాలు మోసి, కని అల్లారు ముద్దుగా పెంచిన కన్నతల్లిని దారుణంగా హత్యచేసిన అమానవీయ సంఘటన నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాతవరం మండలం వై.బి.పట్నం గ్రామంలో జరిగింది. హంతకుడు చిటికెల రామ్మూర్తి రాయుడు ను, 24 గంటల్లోనే పోలీసులు అరెస్ట్ చేశారు. తల్లిదండ్రులు నిద్రిస్తున్న సమయంలో మద్యం తాగి, పెద్ద కేకలు వేస్తూ, తండ్రిని తోసేసి, పూల కుండీతో తల్లితలపై బలంగా కొట్టాడు. మెడలో ఉన్న బంగారుతాడు ఇవ్వక పోతే ఇద్దరిని చంపేస్తానని బెదిరించాడు. ఇవ్వడానికి నిరాకరించడంతో తిరిగి పూల కుండీతో తలపై కొట్టి, కన్నతల్లి మెడను కాలితో తొక్కి బంగారు తాడు తీసుకొని పారిపోయాడు. తీవ్ర గాయాలపాలైన తల్లి చిటికెల మంగ అక్కడికక్కడే మరణించింది. ఫిర్యాదు అందిన వెంటనే సిఐ రేవతమ్మ సంఘటన స్థలానికి చేరుకొన్నారు. పరారు కావడానికి ప్రయత్నిస్తున్న అంతకుడు రామ్మూర్తి నాయుడుని నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద సంచరిస్తున్నట్లు సమాచారం తెలుసుకొని సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో నాతవరం పోలీస్ సిబ్బంది అక్కడ చేరుకొని నిందితుడిని పట్టుకున్నారు. అతని నుంచి 21 గ్రాముల బంగారు తాడు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగిందని నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం సాయంత్రం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను డిఎస్పి శ్రీనివాసరావు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, రూరల్ ఎస్సై పి రాజారావు, గొలుగొండ ఎస్సై పి.రామారావు లు పాల్గొన్నారు.

బార్ & రెస్టారెంట్లు ఏర్పాటుకు గడువు పెంపు

జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి సుధీర్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన బార్ విధానం 2025-28 లో భాగంగా జీవీఎంసీ, నర్సీపట్నం మునిసిపాలిటిల పరిధిలో నోటిఫై చేసిన బార్ & రెస్టారెంట్ ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 నుంచి 17 తేదీ వరకు పొడిగించినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల దరఖాస్తు దారులు 5 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము , 10 వేల రూపాయలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి నిర్దియత గడువు లోగా తమ దరఖాస్తును ఆన్ లైన్ లో https://oc.hpfsproject.com , హైబ్రిడ్ విధానం ద్వారా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజు ఆఫీసర్, అనకాపల్లి వారి కార్యాలయం లో సమర్పించడం ద్వారా బార్ & రెస్టారెంట్ కేటాయింపు కు సంబందించిన డ్రా లో పాల్గొవాలని సుదీర్ తెలిపారు. బార్ ల కేటాయింపు డ్రా ఈనెల ఈనెల 18న ఉదయం 8.00 గంటలు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో తీస్తారని తెలిపారు. ఆసక్తి గలవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-పరవాడ: మండల కేంద్రం పరవాడలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. రేషన్ వ్యవస్థలో పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో తప్పులు ఏమైనా వుంటే సరిచేయడానికి అధికారులు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం కూడా దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభి షేకం చేసారు. సర్పంచ్ శిరిపురపు అప్పలనాయుడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, తెలుగుదేశం, జనసేన మండల పార్టీల అధ్యక్షులు వియ్యపు చిన్న, బొద్దపు శ్రీనివాసరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, కూటమి నాయకులు పైలా సన్యాసిరావు మాష్టర్, పైలా రామచంద్రరావు, తహశీల్దారు నాగరాజు, ఎంపీడీఓ తదితర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చనిపోయిన కోళ్ళను పంట కాలువలో వేసిన పౌల్ట్రీ యాజమాన్యం

వారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలోని మారేపల్లి శివారు చేనులపాలెం సమీపంలో రైవాడ పంట కాలువలోను, చెరువు ల్లోను పౌల్ట్రీ యజమానులు చనిపోయిన వందలాది కోళ్ళను రాత్రి సమయంలో వేసి వెళ్ళిపోయారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న అన్నారు. శనివారం కోళ్ల కుప్పలు తెప్పలుగా పడి ఉన్న కాలువ,చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వెంకన్న విలేకరులతో మాట్లాడారు.పంటపోలాలు మధ్యలో ఉన్న కాలువలో చెరువులో చనిపోయిన కోళ్ళను తీసుకువచ్చి వేయడం వలన చుట్టు ప్రక్కల పశువుల వద్దకు పోలాలు వెంట వెళ్లే వచ్చేటప్పుడు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇది ప్రజలు ప్రాణాలకు తీవ్ర ప్రమాదమని అలాగే పశువులకు కాలువల్లో నీరు ఇబ్బంది అన్నారు.గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికే పెంపుడు చేపలు చెరువుల్లో చికెన్, పశు మాంసం కుళ్ళిన వ్యర్థాలను వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు పౌల్ట్రీ యజమానులు బరితెగించి ఇటువంటి ఘాతుకానికి పూనుకున్నారని తెలిపారు. వెంటనే సంబంధించిన అధికారులు చోరవ తీసుకోని వెంటనే చనిపోయిన కోళ్ళ వ్యర్థాలను తొలగించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని వెంకన్న డిమాండ్ చేశారు.

యూరియాకై పడిగాపులు

విశాలాంధ్ర-వి. మాడుగుల : మాడుగుల పట్టణం కొబ్బరి తోట వీధిలో గల రైతు భరోసా కేంద్రం వద్ద శనివారం ఉదయం నుండి యూరియా ఇస్తారని పలువురు రైతులు పడిగాపులు పడ్డారు. యూరియా ఇస్తారని తెలిసి మండలంలో గల పలు గ్రామాల నుండి రైతులు ఆర్ బి కే కేంద్రం వద్ద క్యూలు కట్టారు .అయితే శనివారం 12.30 గంటలు దాటిన తరువాత 12 టన్నుల యూరియా భారీ వాహనం లో రాగా,పోలీసుల జోక్యంతో రైతులు కుమ్ములాడుకోకుండా మాడుగుల పట్టణంలో గల రైతులకు మాత్రమే ఒక్కొక్క బస్తా ఇస్తామని ముందుగా టోకెన్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పుప్పాల లక్ష్మీనారాయణ, వద్దాది జయంతి భూపతి దేవవర్మ (బాబు) మరువాడ ఈశ్వరరావు, రాము, ఇంకా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల మండలం చినకూర్మనాధపురం గ్రామానికి అల్లంగి సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం అల్లంగి కృష్ణబాబు కమ్మలపాక ఇంట్లో కరెంట్ వైర్ పట్టుకోవడంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. దీంతో హుటాహుటిన మాడుగుల ఆసుపత్రికి తీసుకని వచ్చేసరికి చనిపోవడం జరిగింది. భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భారీ వానలతో రోడ్లన్నీ జలమయం

డ్రైనేజీల్లో నీరు తరచూ రోడ్లపైకి రావడంతో నిలిచిపోతున్న వాహనాలు

విశాలాంధ్ర-చోడవరం: చోడవరంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, వీధులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీల్లో నీరు రోడ్లపైనే ప్రవహిస్తుండడంతో బి ఎన్. రోడ్ లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా తరచూ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అవుతోంది. చెత్తాచెదారాలతో డ్రైనేజీలన్నీ పూడికలు నిండి పోవడంతో రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. అడపాదడపా మీడియాకు ఫోజులు ప్రకటనలు ఇచ్చే పాలకులు, అధికారులు ప్రకృతి విపత్కర పరిస్థితులలో మాయమవు తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి పంచాయితీ, రెవెన్యూ అధికారులు రోడ్లపై నీరు నిలిచిపోకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రజాసంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య అధ్యక్షులుగా వి. దాలినాయుడు (రావికమతం మండలం), ప్రధాన కార్యదర్శిగా కరణం నాగేశ్వరరావు (అచ్చుతాపురం మండలం) ఉపాధ్యక్షుల ఎ. దిలీప్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు గా అనంత ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి గా కె. సూర్యకళ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి. చిన్నోడు, ట్రెజరర్ గా ఆర్. పి. నాయుడు , సంయుక్త ట్రెజరర్ గా ఎన్. నాత్తానియల్ ఎంనుకయ్యారు.మండల కేంద్రంలో జరిగిన ఎన్నికలకు పరిశీలకులుగా ఏపీ ఎన్జీవోస్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులైన కె. ఈశ్వరరావు , జిల్లా జనరల్ సెక్రటరీ ఆర్ రవిశంకర్, సిపి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె .సతీష్ లు వ్యవహరించారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులంతా ప్రమాణం చేస్తూ జిల్లాలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సత్యనారాయణపురం, విజయరామరాజుపేట రైల్వే అండర్ బ్రిడ్జిల కింద రహదారులను బాగు చేయాలి

ఎంపీ సీఎం రమేష్ కు అఖిలపక్షాలు వినతి



విశాలాంధ్ర-అనకాపల్లి: పార్లమెంట్లు పరిధిలోని అనకాపల్లి, ఎలమంచిలి రైల్వే స్టేషన్ల అభివృద్ధి కొరకు ఏడు కోట్ల పైచిలుకు నిధులు కేంద్రం మంజూరు చేసిందని ఎంపీ సీఎం రమేష్ ప్రకటించడం పట్ల సిపిఐ నేత వై ఎన్ భద్రం, ఆమ్ ఆద్మీ నేత కొణతాల హరినాథ్ బాబు డి.ఎస్.పి నేత సూది కొండ మాణిక్యాలరావు లు హర్షం వ్యక్తం చేశారు.కానీ దశాబ్దాలు కాలంగా ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న సత్యనారాయణపురం మూలపేట వద్ద దొంగ గెడ్డ అండర్ బ్రిడ్జి రహదారిలోనే నీరు ప్రవహిస్తున్న ది చిన్నపాటి వర్షానికి కూడా ఈ దొంగ గడ్డ అకస్మాత్తుగా పొంగిపొర్లితే ఆ దారి గుండా వెళ్లే సత్యనారాయణ పురం, మూలపేట, బిఆర్టి కాలనీ తో పాటు పది కాలనీ ఇలా ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారని ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితిలో ఉందని, ఈ దొంగ గడ్డ గుండానే స్కూల్ పిల్లలు రాకపోకలు సాగిస్తున్నారని వారు తిరిగి వచ్చేదాకా ఇంట్లో వాళ్ళు భయాందోళనలతో కాలం వెళ్ళవచ్చు వస్తుందని ఆవేదన వెళ్ళబుచ్చారు. గతంలో అనేకమంది ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదని ఇప్పుడు మంజూరైన నిధుల నుండి సత్యనారాయణపురం దొంగ గెడ్డ వంతెన కింద రహదారికి, తరచూ వారి ప్రమాదాలకు నిర్లమైన విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి రహదారికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని వారు ఎంపీ సీఎం రమేష్ ను కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలోని గుడివాడ పంచాయతీ పరిధిలో కొత్త పోలవరంలోని టిడిపి కార్యకర్త కు లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. అనారోగ్యం సమస్య రావడంతో ఆపరేషన్ చేయించుకున్న ఆ గ్రామానికి చెందిన గుడిమెట్ల అప్పలరాజు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడంతో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సిఫార్సు మేరకు లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఈ చెక్కును మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఎన్. వెంకట్రాజు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాకలపాటి గణపతిరాజు మామిడి కృష్ణ ,దూళి రాజు ,పాకలపాటి బంగారు రాజు, పాకలపాటి అప్పలరాజు ,సత్యనారాయణ ,పాలవలస సత్యనారాయణ, అలమండ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ వైసీపీ గూటికి చేరిన ఎంపీపీ మళ్ల జయలక్ష్మి



విశాలాంధ్ర-మునగపాక: చోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైసీపీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, యలమంచిలి మాజీ ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు,రాష్ట్ర వైసీపీ కార్యదర్శి,అరుకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ సమక్షంలో మునగపాక మండల ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి మళ్ళీ వైసీపీలోకి చేరారు.గతంలో వైసీపీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ అయిన మళ్ళ జయలక్ష్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన పార్టీలో చేరారు.జనసేన పార్టీలో తనకు గుర్తింపు లేకపోవడంతో మరలా తిరిగి మునగపాక మండలానికి చెందినటు వంటి పలువురు ఎంపీటీసీలు,పార్టీ నాయకుల సమీక్షంలో తిరిగి వైసీపీ పార్టీ కండువా వేసుకుని పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మునగపాక జడ్పిటిసి పెంటకోట సోము సత్యనారాయణ,మునగపాక మండలం పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీలు బోడకుర్తి గణేష్,బొడ్డేడ బుజ్జి,నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

16, 17, 18 తేదీల్లో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాకలో ఈ నెల 18వ తేదీ గురువారం శ్రీమరిమాంబ అమ్మవారి పండగ మహెూత్సవం సందర్భంగా జిల్లాస్థాయి చెడుగులు పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ తెలిపారు.ఈ మేరకు పోటీలకు సంబంధించిన పోస్టర్ ను శనివారం విజయ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహెూత్సవ సందర్భంగా మునగపాక సంతబయల రామాలయం వద్ద శరగడం కుమార్ జ్ఞాపకార్థం ఈ నెల 16, 17, 18 తేదీలలో మూడురోజుల పాటు ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు.ఈ పోటీలలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన జట్లకు నగదు బహుమతులు మరియు బెస్ట్ ప్లేయర్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ పోటీలను విజయవంతం చేయాలని విజయ్ కోరారు.ఈ కార్యక్రమంలో దొడ్డి సాయి,ఆడారి వెంకటేష్,టెక్కలి శివ గణేష్,కర్రి శివ,యువకులు పాల్గొన్నారు.

రోలుగుంట మండలానికి 19,995 స్మార్ట్ రేషన్ కార్డులు

తహసిల్దార్ నాగమ్మ

విశాలాంధ్ర-రోలుగుంట : మండలానికి 19,995 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరైనట్లు తహసిల్దార్ సిహెచ్.నాగమ్మ చెప్పారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా, సులభంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 15వ తేదీన ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు గుండుబాడు, జె.నాయుడుపాలెం గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించనున్నారని ఆమె శనివారం తెలిపారు. సోమవారం గ్రామాల్లో బహిరంగ సభ నిర్వహించి కొంతమంది వినియోగదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎమ్మెల్యే అందజేస్తారని చెప్పారు. మిగిలినవారికి సచివాలయ ఉద్యోగి, రేషన్ డీలర్ కలిసి ఇంటింటికి కార్డులు పంపిణీ చేస్తారన్నారు. మండలంలో ఇతర గ్రామాల్లో కూడా ఈ పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ఉన్నారని ఆమె చెప్పారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
O.S 48/2024

బిట్వీన్
చదరం శ్రీనివాసరావు ...... వాది.
అండ్
విల్లూరి రాము వగైరాలు....... ప్రతివాదులు.
2,4,5,6,9,26 ప్రతివాదులకు సమన్లు.
టు,
2) విల్లూరి ప్రసన్న కుమార్ తండ్రి రాము, హిందూ, వయసు 40 సంవత్సరములు. డోర్ నెంబర్ 15-22-6, విల్లూరి పరందామయ్య గారి వీధి, గవరపాలెం, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా.
4) విల్లూరి మహాలక్ష్మి నాయుడు. తండ్రి వెంకటరావు.హిందూ, వయసు 50 సంవత్సరములు - డిటో -.
5) విల్లూరి సురేష్ తండ్రి వెంకట్రావు. హిందూ, వయసు 45 సంవత్సరములు.- డిటో-
6) కాండ్రేగుల రమాదేవి భర్త మురళి వెంకట రమణ. చిన్న రామస్వామి గుడి దగ్గర, దాసరి గడ్డ రోడ్డు, గవరపాలెం, అనకాపల్లి.
9) భీమరశెట్టి విజయలక్ష్మి. భర్త వెంకటరత్నం నాయుడు ఎలియాస్ నాయుడు బాబు. డోర్ నెంబర్ 4-104, యల్లపు వీధి. సోమలింగ పాలెం, యలమంచిలి, అనకాపల్లి జిల్లా.
26) ఎల్లపు రవిశంకర్ ఎలియాస్ గోపి తండ్రి డాక్టర్ సూరిబాబు, హిందూ, వయస్సు (45) సత్తెమ్మతల్లి గుడి దగ్గర, అనకాపల్లి.
పైనెంబర్ దావాలో శ్రీ కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **8-10-2025** వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం **10:30** నిమిషములకు మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

యల్లపు శంకర్ ఆదిత్య
వాది తరుపు అడ్వకేట్., అనకాపల్లి

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
I.A.480/2024 IN O.S 48/2024

బిట్వీన్
చదరం శ్రీనివాసరావు ......పిటీషనర్
అండ్
విల్లూరి రాము వగైరాలు....... రెస్పాండెంట్లు
2,4,5,6,9,26 రెస్పాండెంట్లకు నోటీసు
టు,
2) విల్లూరి ప్రసన్న కుమార్ తండ్రి రాము, హిందూ, వయసు 40 సంవత్సరములు. డోర్ నెంబర్ 15-22-6, విల్లూరి పరందామయ్య గారి వీధి, గవరపాలెం, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా.
4) విల్లూరి మహాలక్ష్మి నాయుడు. తండ్రి వెంకటరావు.హిందూ, వయసు 50 సంవత్సరములు - డిటో -.
5) విల్లూరి సురేష్ తండ్రి వెంకట్రావు. హిందూ, వయసు 45 సంవత్సరములు.- డిటో-
6) కాండ్రేగుల రమాదేవి భర్త మురళి వెంకట రమణ. చిన్న రామస్వామి గుడి దగ్గర, దాసరి గడ్డ రోడ్డు, గవరపాలెం, అనకాపల్లి.
9)భీమరశెట్టి విజయలక్ష్మి. భర్త వెంకటరత్నం నాయుడు ఎలియాస్ నాయుడు బాబు. డోర్ నెంబర్ 4-104, యల్లపు వీధి. సోమలింగపాలెం, యలమంచిలి, అనకాపల్లి జిల్లా.
ఎల్లపు రవిశంకర్ ఎలియాస్ గోపి తండ్రి డాక్టర్ సూరిబాబు, హిందూ, వయస్సు (45) సత్తెమ్మతల్లి గుడి దగ్గర, అనకాపల్లి.
పై నెంబర్ ఐ.ఎ. లో శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **8-10-2025** వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం **10:30** నిమిషములకు మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయ ర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు ఐ.ఎ. తీర్మానించబడును.

యల్లపు శంకర్ ఆదిత్య
పిటీషనర్ తరుపు అడ్వకేట్., అనకాపల్లి